

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 13, నవ

భూమిని, కాపాడితేనే మానవ మనుగడ

పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్



వనం నాగయ్య, కెరటం న్యూస్

భూమిని, పర్యావరణ పరిరక్షణను కాపాడుకుంటేనే మానవ మనుగడ కొనసాగుతుందని ఎకోక్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, సామాజికవేత్త, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్ అన్నారు. పీఎం కేంద్రీయ విద్యాలయంలో ఎకోక్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ 60 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎకోక్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, సామాజికవేత్త, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్, క్లబ్ సభ్యులు బొడ్ల నారాయణరావు, ఎడ్ల నాగేశ్వరరావు, చైతన్య కిషోర్, మహేష్, ఓంకార్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి గారు, గౌతమ్, నరేందర్, అశోక్, ఎన్.సి.సి క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కడవెండి వేణుగోపాల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు మీరు నాటిన ప్రతి మొక్క రేపటి మీ భవిష్యత్తుకు ఒక ప్రాణం. మొక్కను నాటడం గొప్ప కాదు, దానిని బిడ్డలా పెంచి కాపాడటమే నిజమైన గొప్పతనం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి, పర్యావరణాన్ని కాపాడండి. భూమిని కాపాడితేనే మనం బతుకుతాం. మీరు ఒక్కొక్కరు ఒక్కో మొక్కకు బాధ్యత తీసుకుంటే, ఈ పాఠశాలే ఒక అందమైన అడవిలా మారుతుంది.” అని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, పిల్లల్లో చిన్న వయసు నుండే పర్యావరణ స్పృహ పెంచడం చాలా అవసరమని, ఎకో క్లబ్ వారి ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఎన్.సి.సి క్యాడేట్స్ ఉత్సాహంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.



అథ్లెటిక్స్‌లో అదరగొట్టిన విద్యార్థిని



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మంలోని త్రివేణి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని భీమాల రుతిక అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీకి అర్హత పొందిది. హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో నవంబర్ 10 నుంచి 12 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026--27 రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో ఖమ్మం జిల్లా తరపున రుతిక పాల్గొంది. 100 మీటర్ల పరుగు, 4ఐ100 మీటర్ల రిలేలో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకాలు, 200 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుంది. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు సాధించిన రుతికను పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర

త్రివేణి విద్యార్థులు రాష్ట్ర స్థాయి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (ఎన్‌సిఎసి) ఖమ్మం జిల్లా స్థాయి పోటీల్లో త్రివేణి పాఠశాల ఇంపాక్ట్ విభాగం 9వ తరగతి విద్యార్థులు డి. హరిచరణ్, బి. వర్షన్ విశేష ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయిలో ప్రదర్శించిన 120 ప్రాజెక్టుల్లో వీరు రూపొందించిన “జతీశీజూ =వంఅఒబవ్ శీ జష్ట్రవఎఅఘ్రిశ్రీం” ప్రాజెక్టు టాప్-6లో ఒకటిగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచర్ కె. సుధాకర్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ వినూత్న ప్రాజెక్టును రూపొందించారు. 120 ప్రాజెక్టుల నుంచి ఎంపికైన ఆరు ఉత్తమ ప్రాజెక్టుల్లో చోటు సంపాదించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర